01ATP11F_01ATP11F.qxd 11-03-2025 PM 11:30 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 12 మార్చి 2025 పేజీలు : 04


# హంద్రీనీవా కాలవకు లైనింగ్ చేస్తే మేము నష్టపోతాం

- జలవనరుల శాఖ మంత్రికి సిద్ధరాంపురం గ్రామస్థుల విజ్ఞప్తి
- ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రిని కలిసిన గ్రామస్థులు




మంత్రితో మాట్లాడి సమస్యను వివరించి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యాలు

**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్తబ్యూరో**

హంద్రీనీవా కాలువకు లైనింగ్ చేస్తే మా గ్రామ పరిధిలోని పంటలకు నీరందక తీవ్రంగా నష్టపోతామని రాప్తాడు శాసనసభ నియోజకవర్గం ఆత్మకూరు మండలం సిద్ధరాంపురం గ్రామస్థులు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వద్ద ఆవేదనను వ్యక్తం చేశారు. మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి గ్రామస్థులు వెలగపూడిలోని మంత్రి ఛాంబర్‌కు వెళ్లారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ అంశం, దాని వలన కలిగే పరిణామాల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఒకప్పుడు చుక్క నీరు లేక ఇబ్బందులు పడ్డ తమ ప్రాంతంలో హంద్రీనీవా నీరు రాకతో రెండు, మూడు సంవత్సరాలకే భూగర్భ జలాలు పెరిగి.. చీనీ పంటలు సాగు చేసినట్టు వివరించారు. ప్రస్తుతం 7 నుంచి 10 సంవత్సరాల వయస్సు గల చెట్లు ఉన్నాయని, వీటితోపాటు మామిడి, అంజుర, దానిమ్మ, పంటలు కూడా వందల ఎకరాలలో సాగుచేశారన్నారు. ఈ పంటలపై మా భవిష్యత్తు, మా తదుపరి తరం భవిష్యత్తు ఆధారపడి ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ పంటలతో వచ్చిన ఆదాయం తో మా పిల్లలకు మంచి చదువులు, మా జీవితాలే ఆధారపడి ఉన్నాయన్నారు. అందుకే 219 కిలోమీటరు నుంచి 223 కిలోమీటరు వరకు మా భూములు ఉన్నాయని.. ఈ 4కిలోమీటర్లలో అక్కడక్కడ లైనింగ్ వేయకుండా ఉంటే దాదాపుగా అక్కడ రైతాంగాన్ని పూర్తిగా కాపాడుకునట్టు అవుతుందన్నారు. అలా కుదరని పరిస్థితుల్లో అక్కడక్కడ గ్యాప్ వదిలిపెడితే భూగర్భ జలాలు ఇంకి రైతులకు బోర్ల ద్వారా నీరు లభిస్తుందన్నారు. అది కూడా కాని పక్షంలో కాలువకు రెండు వైపులా లైనింగ్ చేసి కింది పక్క ఫ్లోరింగ్ వేయకూడదని, లేదా కాలువ లోపలికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. మరోవైపు రంగంపేట నుంచి తూముచెర్ల వరకు ఉన్న రహదారిపై ఉన్న కాలువకు నీరు ఉంటే ఈ మార్గంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రోజువారీ అవసరాలకు, ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో వంతెన నిర్మాణం లేకుండా రోడ్డుపై ప్రయాణించడం మాకు చాలా కష్టంగా మారుతోందని సంబంధిత గ్రామస్థులు వివరించారు. అందకే కాలువపై వంతెన నిర్మించాలని, ఇది ఇప్పటికే చాలా మంది దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినా ఎవరూ స్పందించలేదని.. జలవనరుల శాఖ మంత్రిగా మీరు మా సమస్యపై స్పందించి.. కెనాల్ పై బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత కూడా ఈ అంశాల గురించి చర్చించారు. మంత్రికి కూలంకశంగా వివరించి రైతులు, గ్రామస్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. వీటిపై సంబంధిత అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# లూటీ ఆపని లాఠీ..!

- రక్షణ మరచి..భక్షణ మరిగిన పోలీసు అధికారి
- ఆ అధికారి అవినీతికి ఊపిరిపోస్తున్న ఉన్నతాధికారుల ఉదాసీనత

**తాడిపత్రి, మార్చి 11, ప్రభాతవార్త**

సమాజాన్ని సక్రమ మార్గంలో పెట్టాల్సిన ఓ పోలీసు అధికారి వక్రమార్గంలో పయనిస్తూ పోలీసు ప్రతిష్ఠకు మచ్చలా మారుతున్నాడు. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని ఓ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆ అధికారి తీరును ఆ స్టేషన్ సిబ్బందే అసహ్యించుకుంటున్నారు.ప్రజల రక్షణ మరచి భక్షణ మరిగిన ఆ అధికారి అవినీతికి ఉన్నతాధికారుల ఉదాసీనత మరింత ఊపిరిపోస్తోందనే వాదనలు ఆ స్టేషన్ పరిధిలోని ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. కారణాలేవైనా ఉన్నతాధికారులు కూడా చూసీ చూడనట్లు మిన్నకుండిపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేకాట, గొలుసు దుకాణాలు, జీరో వ్యాపారాలు, బియ్యం దందా, ప్రయివేటు పంచాయితీలు ఇలా ఒక్కటేమిటి ప్రతీదాంట్లో ఆ అధికారి పాత్ర ఉంటోంది. రాజకీయ అండదండతో పోలీసు ఉన్నతాధికారులను కూడా అతను లెక్కచేయడంలేదనేది పోలీసు వర్గాల్లో వినిపిస్తున్న వాదన. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కుటుంబ పంచాయితీల నుంచి సివిల్ పంచాయితీల వరకు అన్నీ తన కనుసన్నల్లోనే జరిపిస్తున్నాడు. బాధితులతో పాటు నిందితుల నుంచి కూడా భారీగా డబ్బు దండుకుంటూ జేబులు నింపుకుంటున్నా ఆ అధికారి వైపు ఉన్నతాధికారులు కన్నెత్తి చూడటం లేదు. స్పెషల్ పార్టీ, ఇంటిలిజెన్స్ వర్గాలు కూడా ఉన్నతాధికారులకు ఆ అవినీతి అధికారి గురించి సమాచారమిచ్చినా చర్యలు శూన్యమని సర్వత్రా చర్చసాగుతోంది. ఇలాంటి అధికారిని మా స్టేషన్ చరిత్రలో ఇంతవరకూ చూడలేదని పలువురు నాయకులు, బాధితులు, సామాన్య ప్రజలు వాపోతున్నారంటేనే ఆ అధికారి తీరు ఎంత అథమ స్థాయికి పడిపోయిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.



**: చట్టం ముసుగులో దోపిడీ పర్వం..!**

ః తన స్టేషన్ పరిధి నుంచి ధర్మవరానికి పట్టుచీరలు వాహనాల్లో వెలుతుంటాయని, వాటిని తనిఖీ చేసే నెపంతో దాడులు చేస్తే పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకోవచ్చని తన 'బ్రోకర్' చెబితే, ఆ అధికారి కాపు కాయగా సదరు వాహనాలు ఆ దారి గుండా రాలేదు.అనుకోకుండా హైదరాబాద్‌కు పట్టుచీరలు తీసుకొనిపోయి తిరిగి వస్తున్న వాహనం ఆ అధికారి కంట పడటం, వాణిజ్య పన్నుల అధికారి మాదిరి జీఎస్టీ బిల్లులు అడిగి భయపెట్టడం, సదరు వ్యాపారి ఎదురు తిరగడం, ఆ వాహనాన్ని స్టేషన్‌కు తరలించడం, మధ్యవర్తి ద్వారా బేరమాడి రూ. 30 వేలు వ్యాపారి నుంచి వసూలు చేయడం వస్త్ర వ్యాపారుల్లో చర్చ నీయాంశంగా మారింది.

ః తన పరిధిలోని ఓ కర్మాగారంలో ఓ ఉద్యోగి భార్య బలవన్మరణం పొందితే ఆ ఉద్యోగిని ఇబ్బంది పెట్టకుండా ఉండటానికి అతనితో రూ. 50 వేలు వసూలు చేసుకున్నట్లు కర్మాగారం కార్మికులు చర్చించుకోవడం గమనార్హం.

ఃతన స్టేషన్ పరిధిలో కర్నాటక నుంచి జీరో వ్యాపారంలో కొనుగోలు చేసిన ట్రాక్టర్ల యజమానుల వివరాలు తన దళారి నుంచి సేకరించి సదరు యజమానులు ముగ్గురితో రూ. లక్ష వరకు లాగినట్లు స్థానికంగా చర్చించుకోవడం విశేషం.

ఃతన స్టేషన్ పరిధిలోని ఓ విద్యుత్తు పనుల గుత్తేదారుకు, ఓ ఎరువుల దుకాణదారునికి మధ్య ఆర్థిక లావాదేవీల పంచాయితీ చేసి ఎరువుల దుకాణదారునితో రూ. 1 లక్ష వరకు సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఃతాడిపత్రి పట్టణానికి చెందిన ఇద్దరు అక్రమ ఇసుక రవాణా దారులతో ఒప్పందం చేసుకొని ఒక్కొక్కరితో నెలకు రూ. 50 వేలు వసూలు చేసుకుంటున్నట్లు, అక్రమ ఇసుక నియంత్రణ(శాండ్ పార్టీ)సిబ్బందికి మాత్రమే అక్రమ ఇసుక రవాణా వాహనాలు పట్టుపడుతుండటం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

- తనపై జరిగిన దాడి గురించి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ఓ బాధితునితో రూ. 10 వేలు, రెండు బియ్యం పాకెట్లు ఇప్పిస్తాను రాజీకి రమ్మని ఒత్తిడి చేయడం, సదరు బాధితుడు ఆ అవినీతి అధికారిపై పోలీసు ఉన్నతాధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేయడం గమనార్హం.
- తన స్టేషన్ పరిధిలో జరుగుతున్న దేవుని ఉత్సవాల సందర్భంగా చేపడుతున్న భద్రతా చర్యలను వీక్షించడానికి తన వాహనాన్ని వదిలేసి ఓ రౌడీషీటరు వాహనంలో తిరగడం చూసిన జనం ఇతనేమి పోలీసు అధికారి అని చర్చించుకోవడం విశేషం.
- తన అక్రమాలకు మార్గం చూపించేలా ఓ ప్రయివేటు వ్యక్తిని నియమించుకోవడం, అతను పోలీసు స్టేషన్‌లో సిబ్బందిపై సైతం పెత్తనం చెలాయిస్తుండటం, సింగిల్ స్టార్ అధికారిని సైతం తాతా అంటూ ఎగతాలి చేస్తూ మాట్లాడుతుండటం, ఆ అవినీతి అధికారికి సదరు ప్రయివేటు వ్యక్తి ఓ బ్రోకర్‌లా వ్యవహరిస్తుండటం జనంలో ఆ పోలీసు అధికారి పట్ల ఏహ్య భావాన్ని పెంచుతున్నాయి.
- ఆ అవినీతి అధికారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తడం, కొందరు ప్రయివేటు కేసులు వేయడం, మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించడం వంటి అంశాలు చోటు చేసుకుంటున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
- తన స్టేషన్ పరిధిలో నిత్యం సంచరించే మార్గంలో గొలుసు దుకాణాలు విచ్చల విడిగా సాగుతున్నా, ఉత్సవాలంటూ అర్ధరాత్రి ఒంటిగంట వరకు మద్యం దుకాణాలు నిర్వహిస్తున్నా ఆ అధికారి ఏ మాత్రం పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
- తన స్టేషన్ పరిధిలోని ఉత్సవాల్లో దేవుని ముంగిట రాత్రి వేళల్లో నిర్వహిస్తున్న అశ్లీల నృత్యాలను చూడటానికి మద్యం సేవించి వచ్చిన ఒక వ్యక్తి ప్రమాదానికి గురై చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నా, ఈ అశ్లీల నృత్యాలను తిలకించడానికి వచ్చిన మరో యువకుడుతీవ్ర అశ్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయినా పోలీసు రక్షణలో వీటిని కొనసాగించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి తన ఠాణాను దళారులకు ఖజానాగా మార్చేసిన ఆ అవినీతి అధికారిపై ఉన్నతాధికారులు దృష్టిసారించి మసకబారుతున్న పోలీసు ప్రతిష్ఠను ఇనుమడింప చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం

- సైబర్ నేరాల అవగాహనకు ప్రాధాన్యత ఇవ్వండి - జిల్లా ఎస్‌పి పి.జగదీష్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి జగదీష్



పాల్గొన్న పోలీసు అధికారులు

**అనంతపురం కలెక్టరేట్ మార్చి 11 ప్రభాతవార్త**

అనంతపురంలోని పోలీసు కాన్ఫరెన్స్‌హాల్‌లో గుంతకల్లు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం జిల్లా ఎస్‌పి పి.జగదీష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సబ్ డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు, ఇతర కేసుల నమోదు, చేధనల గురించి పోలీస్‌స్టేషన్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి సిడి ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో వున్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పిఒసిఎస్ఒ, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి ఆర్‌పిసి కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఒ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి స్టేషన్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష చేశారు.

కేసుల ఛేదింపు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలపై అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రాంగ్ రూట్‌లో వచ్చే వాహనాలపై, ఓవర్లోడ్, ట్రిపుల్ రైడ్, హెల్మెట్ లేకుండా రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా జరిమానాలు విధించాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని ఈ నేపథ్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్‌పి స్పష్టం చేశారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయన్నారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసుల పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందని జిల్లా ఎస్‌పి తెలియచేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి డి.వి.రమణమూర్తి, సిఐలు క్రాంతికుమార్, చిన్నగౌస్, రాజు, మనోహర్, మస్తాన్, ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, మహానంది, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్య అభివృద్ధి ప్రభుత్వం ధ్యేయం

## మున్సిపల్ ఏఇ పై కేసు నమోదు

## ఫ్రీ హోల్డ్ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## రాజకీయ పార్టీలకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక సూచన చేసింది

4లో

# హంద్రీనివా 36సి ప్యాకేజీ పనులు వెంటనే చేపట్టండి

- అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ



అసెంబ్లీలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మార్చి 11 ప్రభాతవార్త:**

హంద్రీనివాలో అంతర్భాగమైన 36సి (ఆవులదట్ల ఉపకాలువ) ప్యాకేజీ పనులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో మంగళవారం ఆయన మాట్లాడుతూ హంద్రీనివా పనుల కోసం 2021జూన్ ఏడో తేదీన ప్రభుత్వం జారీ చేసిన 29వ నెంబర్ ఉత్తర్వుల మేరకు రూ.6124కోట్లకు పాలనా ఆమోదం ఇచ్చిందన్నారు. ఆ నిధులు అందుబాటులో ఉన్నందున తిరిగి పాలన, ఆర్థిక ఆమోదంతో పనిలేకుండా 36సి ప్యాకేజీని అందులోనే కలుపుకొని పనులు వేగంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ మంత్రికి విన్నవించారు. ఆవులదట్ల ఉపకాలువ పరిధిలో 10వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేమకల్లు పర్యటనలో ఇచ్చిన స్పష్టమైన హామీ మేరకు అధికారులు 36సి ప్యాకేజీ పనులకు రూ.267కోట్లతో తాజా ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు.

**అనంతపురం జిల్లాకు ప్రాణం పోశారు....**

ముఖ్యమంత్రి, మంత్రి ప్రత్యేక చొరవతో హంద్రీనివా పనులు పునప్రారంభించడం ముఖ్యంగా అనంతపురం జిల్లాకు ప్రాణం పోసినట్ల అవుతోందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి, మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. నీటిపారుదల శాఖ మంత్రే స్వయంగా జిల్లాఓ పర్యటించి జీడిపల్లి, హంద్రీనివా కాలువలను ప్రత్యక్షంగా పరిశీలించారన్నారు. రాయలసీమ ప్రాంతం కరువు పరిస్థితులు, రైతు సమస్యలను ఆయన స్వయాన ఆకళింపు చేసుకొన్నారన్నారు. హంద్రీనివా లో అంతర్భాగమైన 36సి ప్యాకేజీ రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోనే ఉందని వివరించారు. గతంలో పాలనామోదం పొందిన రూ.6124కోట్ల నిధులు అందుబాటులో ఉండటంతో 36సి ప్యాకేజీ పనులు అందులోనే కలిపి చేపట్టడం వల్ల తిరిగి పాలన, ఆర్థిక అనుమతులు అవసరం లేదన్నారు. కాలువ మధ్య హాగరి నది పై సిమెంట్ స్ట్రక్చర్ నిర్మాణానికి ఒకటిన్నర ఏడాది నుండి రెండేళ్ల సమయం పెట్టె అవకాశం ఉందని తెలియజేశారు. కాబట్టి పనులు మరింత ఆలస్యం కాకుండా వెంటనే ప్రారంభించటానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# కదిరి నియోజకవర్గాన్ని పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం

- కళ్యాణోత్సవం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మార్చి 11 ప్రభాతవార్త**

గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ మేరకు టెంపుల్ సర్క్యూట్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ.. గతంలో చెప్పిన హామీ మేరకు ప్రభుత్వం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా మంత్రిని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించేలా కృషి చేస్తామని గతంలో ప్రజలకు మాటిచ్చామని ఆ మాట ప్రకారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన శ్రీవారి కల్యాణోత్సవానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారాలోకేష్ వచ్చారన్నారు. శ్రీవారి కల్యాణోత్సవం మంత్రి పర్యటనను ఎటువంటి అవరోధాలు లేకుండా విజయవంతం చేసినందుకు అన్ని శాఖలకు, మీడియాకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గతంలో తాను ప్రతిపక్ష నేత ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నరసింహ స్వామి ఆలయ ఆదాయం కేవలం రూ.80 లక్షలు ఆదాయం ఉండేదని 2014-19 కూటమి ప్రభుత్వములో బ్రహ్మోత్సవాలు సజావుగా జరిపినందుకు అప్పట్లో శ్రీవారి వార్షిక ఆదాయం 12 కోట్లు తీసుకొచ్చామని, 2019లో వైసీపీ అధికారం చేపట్టాక కేవలం మూడు కోట్లు ఆదాయం పెంచారని గుర్తు చేశారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపేందుకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఎక్స్‌ప్రెస్ హైవే వెళ్తున్నందున బెంగళూరుకు కేవలం 140 కిలోమీటర్లు మాత్రమే దూరం ఉంటుందని ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి చేపట్టి నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. వీటన్నింటి అమలు ప్రక్రియలో భాగంగా గతంలో కేంద్ర మంత్రిని కలిసి పర్యాటక అభివృద్ధికి సంబంధించిన విధివిధానాలు నివేదికలు అందజేశామన్నారు. గతంలో యువగళం పాదయాత్ర సమయంలో 600 కిలోమీటర్లు మైలురాయి దాటినప్పుడు అప్పట్లో నారాలోకేష్ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని, మంత్రి పర్యటన దృష్ట్యా గతంలో ఇచ్చిన హామీలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఈ ప్రాంతంలో టెంపుల్ సర్క్యూటివ్ పారిశ్రామిక అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి చెప్పారన్నారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారని ఎమ్మెల్యే మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల్లో మిగిలిన 13 రోజులు సజావుగా సాగేందుకు యువత పెద్ద ఎత్తున పాల్గొని దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే యువతకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ చెన్నకేశవులు పాల్గొన్నారు.

## హంస వాహనంపై శ్రీవారి విహారం



హంస వాహనంపై భక్తులకు దర్శనం ఇస్తున్న శ్రీవారు

**కదిరి, మార్చి 11 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్య పూజ, హోమం అనంతరం శ్రీవారిని మడ వీదుల్లో ఊరేగించారు. సంధ్య సమయంలో శ్రీవారు జ్ఞాన నరసింహుడుగా హంస వాహనంపై తిరవీధుల్లో విహరించారు. కళ్యాణోత్సవం అనంతరం మొదటి రోజు శ్రీవారు తిరువీధుల్లో విహరించడానికి బ్రహ్మదేవుడు తన వాహనమైన హంసను నరసింహుడికి వాహనంగా మారుస్తారని భక్తుల నమ్మకం. దీంతో మరోప్రాసత్స్యం కూడా ఉంది. హంస పాలను నీటిని ఎలా వేరు చేస్తుందో.. అలాగే మహా విష్ణువు అవతారమైన నరసింహుడు భక్తుల్లోని మంచి, చెడులను వేరు చేసి మంచిని మాత్రమే స్వీకరిస్తారని భక్తుల నమ్మకం. శ్రీవారిని దర్శించుకోవడానికి పట్టణం నుంచే కాక వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు. ఈ ఉత్సవానికి ఉభయ దారులుగా రాజ్‌గోపాల్‌శెట్టి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

**నేడు సింహ వాహనంపై.. :**

శ్రీ ఖాద్రి లక్ష్మినరసింహుని బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు బుధవారం స్వామివారు సింహ వాహనంపై తిరువీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- రెవిన్యూ డివిజనల్ అధికారి జీ వసంత బాబు
- జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అంబేద్కర్ భవనానికి నిధులు కేటాయించేలా కృషి



**సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వసంత బాబు, డి ఎస్ పి రవి బాబు, డివిజనల్ పంచాయతీ అధికారి నాగేశ్వరరావు**

**కళ్యాణదుర్గం, మార్చి 11 ప్రభాతవార్త**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కళ్యాణదుర్గం రెవిన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల పరిరక్షణ / అత్యాచారం నిరోధక చట్టం డివిజనల్ స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు డిఎల్డిఓ నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి నిజమైన బాధితులకు న్యాయం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు పరిహారం అందించాలని, ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి రూ.58 లక్షల నిధులు మంజూరయ్యాయని, బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో భూములకు సంబంధించిన వివరాల జాబితాను తయారు చేయాలన్నారు. డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో దృష్టికి వచ్చిన సమస్యలకు సంబంధించి పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. డివిజనల్ స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు సూచించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్, రామాంజనేయులు మాట్లాడుతూ డివిజన్ స్థాయి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు బాధితులకు కాంపెన్సివ్ అమోంటు 13 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్కి ఆర్డిఓకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అంబేద్కర్ భవనానికి నిధులు కేటాయించాలని, కళ్యాణదుర్గం మండలం ముద్దినేనిపల్లి గ్రామంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలుకు సంబంధించి ఐదు కోట్ల 47 లక్షలు నిధులు మంజూర య్యాయని గుత్తేదారులు ఎవరు ముందుకు రాక పోవడంతో పనులు ఆగిపోయాయని ఆర్డిఓ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతినెల జరిగే సివిల్‌రైట్స్ ప్రోగ్రాంకి డివిఎంసి సభ్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. అటవీశాఖ అధికారులు ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల చేత విట్టి చాకిరి పనులు, లేబర్‌ల కంటే హీనంగా చూస్తున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో డిఎల్‌డిఓ నాగేశ్వరరావు సోషల్ వెల్ఫేర్ ఎస్‌డబ్ల్యూఓలు దామోదర్ రెడ్డి రామ్మోహన్, ఆయ మండలాల తాసిల్దారులు ఎంపీడీవోలు విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు ఉపేంద్ర హరీష్ కళ్యాణదుర్గం ఎంపిపి మారుతమ్మ గుమ్మగట్ట ఎంపీపీ భవాని, తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా అటకెక్కిన చెత్త సేకరణ

### చెత్త నుండి సంపద తయారీ మాటల్లోనేనా



మరమ్మతులు చేయిస్తున్న చెత్త సేకరణ బండ్లు

**బ్రహ్మసముద్రం మార్చి 11 ప్రభాతవార్త**

చెత్త నుండి సంపద తయారీ మాటల్లోనే చేతల్లో చూపని అధికారులు మండల కేంద్రంలో చెత్త సేకరణ చేయకుండా ఎక్కడికక్కడే చెత్త ఉండిపోయింది చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వాడుకలోకి తెచ్చి గ్రామాలలో చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించి సంపద సృష్టించాలని ఉద్దేశంతో చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిర్వీర్యంగా మారుతున్నాయి నిధుల్లో ఉన్న చేపట్టాల్సిన కార్యక్రమాలను పంచాయతీ కార్యదర్శులు చేపట్టకుండా వచ్చే వెళుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి దీనికి తోడు మండల ఈవోపీఆర్డి ఇంచార్జ్ కావడంతో అధికారులు ఆడింది ఆటపాడింది సాగుతోంది ఈవో పి ఆర్ డి కి అదనంగా కళ్యాణదుర్గం ఎంపీడీవో గా ఇన్చార్జివ్వడంతో మండలం వైపు కన్ని ఎత్తి చూడకుండా గ్రామాలను గాలి వదిలేసారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి మండలంలోని పలు గ్రామాలలో చెత్త సేకరణ పనులు చేయకుండా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఉత్సవ విగ్రహాలుగా మార్చారన్న విమర్శలు గ్రామాలలో బలంగా వినిపిస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల చెత్త సేకరణ పనులు చేపట్టి చెత్త నుండి సంపాదన తయారీ కేంద్రాలను వాడుకలోకి తెస్తారా వేచి చూడాలి

# యువత పోరు పోస్టర్లు ఆవిష్కరణ

**శెట్టూరు, మార్చి 11 ప్రభాతవార్త**

విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన అనంతపురంలో వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో జరుగునున్న యువత పోర్శు పోస్టర్లను ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపీపీ సోమనాథ రెడ్డి, మండల కన్వీనర్ యం.యస్ హనుమంత రాయుడు ఆవిష్కరించినారు. కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్‌సీపీ నిలుస్తుందని, ఈనెల 12వ తేదీ అనగా రేపు ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం నుంచి యువత పోర్శు ర్యాలీ ప్రారంభం అవుతుంది సప్తగిరి సర్కిల్, సూర్యనగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తారు. కావున శెట్టూరు మండలం నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పి, ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కమిటీ కన్వీనర్ దొడ్లో తిప్పేస్వామి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, బోయ వీరాంజనేయులు, శ్యామ్ సుందర్ చౌదరి, మిద్దె సుధాకర్, చటాకుల రామాంజినేయులు, మెంబర్ లింగప్ప, టైలర్ వన్నూరుస్వామి, గొల్ల హరికృష్ణ, రాజశేఖర్ రెడ్డి, డ్రైవర్ నాగేంద్ర, జింకల నాగరాజు, మహమ్మద్ రఫీ, గొల్ల కిష్టప్ప, బసంపల్లి నాగేంద్ర, మూలింటిబాలకృష్ణ, నరసింహ, ఆశీమ్, రామస్వామి యువకులు మంగళి మహేష్, సోము ముదిరాజ్, వెట్టి రమేష్, దొనపల్లి కిష్టప్ప, మల్లెల వన్నూరుస్వామి, మహమ్మద్‌వలీ, గోపికృష్ణ యాదవ్, ముద్దుల వన్నూరు స్వామి, బాలరాజ్ యాదవ్, ప్రవీణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# యువత పోరుకు అధిక సంఖ్యలో పాల్గొనాలి

- కన్వీనర్ రామాంజనేయులు.

**బొమ్మనహల్, మార్చి 11 ప్రభాతవార్త**

బొమ్మనహాళ్ మండల వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులకు తెలియజేయడం ఏమనగా రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి గారి ఆదేశాల మేరకు రేపు 12/03/2025 బుధవారము ఉదయం 0930 గంటలకు అనంతపురంలో విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన యువత పోరు నిరుద్యోగుల ధర్నా కార్యక్రమానికి మండలంలో ఉన్న కన్వీనర్, జడ్పిటిసి, ఎంపీపీ ,ఎంపిటిసిలు సర్పంచులు ,వైఎస్ సర్పంచులు వైస్ ఎంపీపీ ,వార్డ్ మెంబర్లు, నూతనంగా ఎన్నుకోబడిన అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు వచ్చి ఈ కార్యక్రమంలో విజయంతో చేయాలని కోరుకుంటున్న వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఆర్ రామాంజనేయులు. రేపు ఉదయం 0930 గంటలకు మండలంలో ఉన్న వైసీపీ కుటుంబ సభ్యులు అందరూ అనంతపురం జిల్లాకు చేరుకోవాలి అని తెలియజేశారు.

# యువత పోర్శు పోస్టర్లు ఆవిష్కరించిన వైసిపి నాయకులు

**బ్రహ్మసముద్రం మార్చి 11 ప్రభాతవార్త**



పోస్టర్లు విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం వద్ద మంగళవారం వైసీపీ నాయకులు విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన అనంతపురంలో వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో జరుగునున్న యువత పోర్శు పోస్టర్లను ప్రజాప్రతినిధులు, వైసీపీ మండల కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్ ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి వైసిపి నాయకులతో కలిసి పోస్టర్లు విడుదల చేశారుకూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్‌సీపీ నిలుస్తుందని, ఈనెల 12వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం నుంచి యువత పోర్శు ర్యాలీ ప్రారంభం అవుతుంది సప్తగిరి సర్కిల్, సూర్యనగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తారు. కావున బ్రహ్మసముద్రం మండలం నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పి, ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుకున్నారు. వైసిపి నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మాజీ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎర్రి స్వామి తిమ్మారెడ్డి అయ్యన్న గంగాధర్ మండల వ్యాప్తంగా ఉన్న వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హేమావతిలో చోరీకి గురైన త్రాగునీటి పథకం స్టార్టర్, కేబుల్ వైర్లు

**అమరాపురం మార్చి 11 ప్రభాతవార్త**



త్రాగునీటి బోర్ వద్ద స్టార్టర్ చోరీ దృశ్యం

మండల పరిధిలోని హేమావతి గ్రామంలో కెంకెర రోడ్డు ప్రక్కనే గ్రామ ప్రజలకు త్రాగునీటి కోసం వేసిన బోర్ వద్ద ఉన్న స్టార్టర్ మరియు కేబుల్ వైర్ సోమవారం రాత్రి చోరీకి గురి అయినట్లు హేమవతి టిడిపి పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ టిడిపి నాయకులు గొల్లమార నపల్లి రామచంద్రప్ప లుపేర్కొన్నారు. ప్రజలకు త్రాగునీరు అందించే బోర్ల వద్ద ఉన్న స్టార్టర్లు కేబుల్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లడం ద్వారా గ్రామంలోని ప్రజలకు త్రాగునీటి ఎద్దడి ఏర్పడినట్లు వారు తెలిపారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. రాత్రి వేళలో జరిగే చోరీలపై పోలీసులు గట్టినిఘూ ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

# ఆర్ఎంఎస్ఏ నిధులు రూ.35 లక్షలతో జెడ్పీహెచ్ఎస్‌లో పనులు

- పయ్యావుల సోదరుల చొరవతో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పూర్తికు చర్యలు

**ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త**



పనులు ప్రారంభిస్తూ భూమిపూజ నిర్వహించిన దృశ్యం

రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) నిధులు 35 లక్షల రూపాయలతో మండల పరిధిలోని బూదగవి గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణ పనులు పునః ప్రారంభం అయ్యాయి. మంగళవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గత 2017లో పాఠశాలలో అదనపు తరగతి గదులు, ఇతరత్రా అభివృద్ధి పనులను అప్పటి ప్రభుత్వం 60 లక్షల రూపాయలు ఆర్ఎంఎస్ఏ నిధులు మంజూరు చేయగా దాదాపు 20 లక్షల రూపాయలతో కొన్ని గదులు, అభివృద్ధి పనులు జరిగాయని 2019లో కొన్ని అనివార్య కారణాలతో పనులు ఎక్కడిక్కడ నిలిచిపోయాయని మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు సి.చిరంజీవి తెలిపారు. తాజాగా ఈ విషయాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి దాదాపు 35 లక్షల రూపాయలతో అసంపూర్తి భవనాల నిర్మాణం పూర్తికు చర్యలు తీసుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి, జేఈ పునీత్, ఉపాధ్యాయులు మృత్యుంజయ, స్థానిక టీడీపీ నాయకులు వీరేష్‌స్వామి, భీమన్న, తిమ్మప్ప, రామస్వామి, నాగేంద్ర, చంద్రశేఖర్, పెద్దముష్టూరు బోసు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తికి మెట్టు నివాళి

**బొమ్మనహాల్, మర్చి 11 ప్రభాత వార్త :**



నివాళులు అర్పించిన మెట్టు గోవిందరెడ్డి.

బొమ్మనహాల్ మండలం ఉంతకల్ గ్రామం వైసీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి అమ్మిరెడ్డి అనంతమ్మ గారు స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకొన్న రాయదుర్గం నియోజకవర్గం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిగారు అమ్మిరెడ్డి అనంతమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మండల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సెక్రటరీ గరుడ చేడు ఆలేరు రాజుగోపాల్‌రెడ్డికి సన్మానం.

**కణేకల్లు, మార్చి 11 ప్రభాతవార్త:**



రాజుగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

కణేకల్లు మండల పరిధిలోని జక్కలవడికి గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సిపి కుటుంబ సభ్యులు రాష్ట్ర రైతు విభాగ సెక్రెటరీగా ఎన్నికైన గరుడచేడు ఆలేరు రాజుగోపాల్‌రెడ్డిని వైసిపి నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు సర్పంచ్ హనుమంతరెడ్డి, ఎంపిటిసి వెంకటామిరెడ్డి, మాజీ సర్పంచ్ గిరి, అప్పరెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఎల్.బీమిరెడ్డి, ఎం.బోగిరెడ్డి, టైలర్ వెంకటేశులు, అనిల్‌కుమార్‌రెడ్డి, గోవిందరెడ్డి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు కాంతరెడ్డి తదితరులు ఆయనకు పూలమాలు వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# నారసింహుని ఆలయానికి రూ. 4 లక్షలు



విరాళమందిస్తున్న దృశ్యం

**హిందూపురం మార్చి 11 ప్రభాతవార్త**

పట్టణంలోని గాంధీ సర్కిల్లో నిర్మితమవుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం కోసం ఎమ్మెస్ శ్రీధర్ రూ. 4 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు కౌన్సిలర్ రాఘవేంద్ర, నిమ్మకాయల రాము, నెట్టప్ప, ఇంజనీర్ సుధాకర్ తోపాటు వైసీ చంద్రశేఖర్ ఉన్నారు.

# యువత పోరు పోస్టర్లు విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

**హిందూపురం టౌన్ మార్చి 11 ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 12న యువత పోరు పేరుతో నిర్వహిస్తున్న ఉద్యమానికి సంబంధించి పోస్టర్లను మంగళవారం స్థానిక ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి నేతృత్వంలో విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్ రెడ్డి, పార్టీకన్వీనర్లు రాము, నిస్సార్, రామకృష్ణారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్లకోమా అనేది కళ్లకు సంబంధించిన వ్యాధి..

**ధర్మవరం రూరల్ మార్చి 11 ప్రభాతవార్త**



గ్లకోమా కంటి వ్యాధి గురించి అవగాహన నిర్వహిస్తున్న దృశ్యం

గ్లకోమా అనేది కళ్లకు సంబంధించిన వ్యాధి అని, కంటి లోపల పీడనం పెరిగి కంటి నరాన్ని చచ్చు పడేటట్టు చేస్తుందని జిల్లా అంధత్వ నివారణ అధికారిని డాక్టర్ అనురాధ తెలిపారు. ప్రపంచ గ్లకోమా వారోత్సవాల సందర్భంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాము ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్లకోమా (నీటి కాసుల జబ్బు) అంటే ఏమిటి? ఎలా వస్తుంది? వస్తే ఏం చేయాలి? రాకుండా ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాలి అన్న విషయాలను, కంటి సంరక్షణ విషయాలను తెలియజేశారు. ఈ గ్లోకోమా వారోత్సవాలు ఈనెల తొమ్మిదవతేదీనుండి 15వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గ్లకోమా కంటివ్యాధిలక్షణాలు వచ్చినప్పుడు కళ్ళు కనపడకపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రాథమిక దశలోనే గ్లోకోమా లక్షణాలకు వెళితే 40 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు తరచుగా కంటి అద్దాలు మార్చవలసి రావడం జరగాలన్నారు. వెలుతురు చుట్టూ రంగులు వలయం కనబడడం, తరచుగా తలనొప్పితో పాటు కంటి ఎరుపు, వాంతులు, కనుక్రుడ్డు నొప్పి కలిగి ఉండటం ఈ లక్షణాలు అని తెలిపారు. గ్లోకోమా కంటి పరీక్షలను 35 సంవత్సరాల నుండి 40 వయసు ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అంతేకాకుండా పూర్వం కనుక్కుంటూ పై గాయం తగిలిన వారు, స్టిరాఇడ్ మందులు అధికంగా వాడేవారు, షుగరు, బీపీ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా వైద్య చికిత్సలు అందించుకోవాలని తెలిపారు. రక్తసంబంధం ఉన్నవారులలో ఎవరైనా గ్లకోమా వ్యాధితో బాధపడుతున్నట్లయితే ఆ కుటుంబంలోని ప్రతి ఒక్కరూ కూడా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉరుకుందప్ప, వైద్యులు, రోగులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగలను పట్టుకున్న పోలీసులు

### రూ.10.5లక్షలు, ఒక బైకు స్వాధీనం. ఇద్దరు అంతరాష్ట్ర దొంగల అరెస్టు ఒకరు పరారు. పోలీసులను అభినందించిన ఎస్పీ

**కణేకల్లు, మార్చి 11 ప్రభాతవార్త:**



రీకవరి చేసిన సొమ్మును చూపుతున్న పోలీసులు



విలేఖర్లతో మాట్లాడుతున్న పోలీసులు

మండల పరిధిలోని సొల్లాపురం గ్రామనందు గుర్రం లక్ష్మన్న ఇంటిలో రూ.12లక్షలు ఈ నెల 3వ తేదీన రాత్రి తలుపులు పగలగొట్టి, బీరువా పగలగొట్టి దొంగలు దోచుకు వెళ్లారు. నాలుగో తేదీన పోలీసులు కేసు నమోదు చేసుకుని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ రవిబాబు, రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కణేకల్లు ఎస్సై నాగమధు, డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. జేడిపల్లి నుండి సొమ్ముతో ద్విచక్ర వాహనంలో కర్ణాటక వెళ్తుండగా క్రాస్ వద్ద పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. గురునాథం సుబ్బయ్య(28), నల్లతమ్మయిపల్లి గ్రామం, నందలురు మండలం అన్నయ్య జిల్లా ప్రస్తుతం కొత్తమాధవరం, ఒంటిమిట్ట మండలం కడప జిల్లాలో నివసిస్తున్నారు. దండపాణి కార్తీక్(25)రాజపాలెం, నరసింగపురం పోస్ట్, వానియంబాడి తాలుకా, తిరుపత్తూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం పరారీలో ఉన్న నింధితుడు నాగలూరి, జానయ్య తండ్రి ఏసయ్య, కొత్త మాదవరం, ఒంటిమిట్ట మండలం కడప జిల్లా ఇతని కోసం గాలింపు చర్యలు కొనసగుతున్నాయి. చోరీ చేసిన సొమ్ములో మిగితా డబ్బు రూ1.80లక్షలు రారైనట్లు తెలిపారన్నారు. ఎస్పీ పి.జగదీష్, కళ్యాణదుర్గం డిఎస్పీ పి.రవిబాబు పర్యవేక్షణలో రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కణేకల్లు ఎస్సై నాగమధు, డి. హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి మరియు సిబ్బంది కానిస్టేబులు సూర్యనారాయణ, అక్కులన్న, మోహన్‌కృష్ణ, మంజునాథ, కృష్ణరెడ్డి, రంగారెడ్డిలు బృందాలుగా ఏర్పడి కేసు ఛేదింపునకు కృషి చేశారు. తమిళనాడు రాష్ట్రంలో కర్ణాటక రాష్ట్రం బొమ్మనహాళ్లి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వి.కోట పోలీసు స్టేషన్ల పరిధిలో మోటర్ సైకిల్ చోరీ కేసులున్నాయన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు అర్థరాత్రి దొంగతనం చేసిన కేసులో వారం రోజులలోపు ఛేధించి దొంగలను పట్టుకొని అరెస్టుచేసి వారి నుండి దొంగతనం కాబడిన సొత్తు రూ.10.05లక్షలు రికవరీ చేయడంతో కళ్యాణదుర్గం డిఎస్పీ పి.రవిబాబుని, రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కణేకల్లు ఎస్సై నాగమధు, డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి మరియు సిబ్బందిలు సూర్యనారాయణ, అక్కులన్న, మోహన్‌కృష్ణ, మంజునాథ, కృష్ణరెడ్డి, రంగారెడ్డిలను జిల్లా ఎస్పీ అభినందించారు.

# చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ నాయకులు...!

**ధర్మవరం,మార్చ్11(ప్రభాతవార్త)**



ఆలయంలో ఏర్పాటును పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

ధర్మవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో మే నెల రెండవ వారం నిర్వహించబోయే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను మంత్రి వ్యక్తి గత కార్యదర్శి హరీష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ అడ్హాక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ఆలయ అర్చకులు, సిబ్బంది హరీష్ బాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ విశేషాలను హరీష్ బాబు అడిగి తెలుసుకున్నారు. ఆలయ ఆవరణం లోని గదులను ఆయన పరిశీలించారు. బ్రహ్మోత్సవాలకు, పౌర్ణమి గరుడ సేవలకు, ఇతరత్రా హిందువుల ముఖ్యమైన పండుగలకు ఉపయోగించే రథము, ఉత్సవ విగ్రహాలు, ఊరేగింపుకు వినియోగించే విగ్రహాలు తదితర వాటిని బీజేపీ నాయకులు పరిశీలించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు సంతృప్తికరంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు తమ వంతుగా కూడా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయంలో జరుగుతున్న పెయింటింగ్ పనులు, శుభ్రత పనులను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ బ్రహ్మోత్సవాల వేడుకలు అడ్ హక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ఆధ్వర్యంలో మంత్రి ఆదేశాల మేరకు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. వందల సంవత్సరాల ఈ గుడి నేడు ధర్మవరం ప్రజలను కాపాడుతోందని తెలిపారు. మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో మన ధర్మవరం చెన్నకేశవ స్వామి ఆలయం ఎంతో గుర్తింపు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, తలారి వరప్రసాద్, కొత్తపాలెం హరి, అంగజాల రాజు, జూటూర్ వెంకటేష్, బిల్లే శ్రీనివాసులు, అర్చకులు, భక్తాదులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం లో ఘనంగా మహిళా దినోత్సవం

**కంబదూరు, మార్చి 11, ప్రభాతవార్త**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ సంధ్య హరినాథ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పురవీధులుగా గుండా ప్రత్యేక ర్యాలీ నిర్వహిస్తూ ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని నినాదాలు చేశారు. అనంతరం సర్పంచ్ సంధ్య హరినాథ్ తమ సొంత నిధులతో 300 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటీ మహిళ సంఘాలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల రెవెన్యూ అధికారులు ఎవరికి సానుకూలం

### ఆపిల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి సానుకూలమా లేక రైతులకు, ప్రజలకు సానుకూలమా సమాధానం చెప్పాలి..... ఎన్.లోకేష్ డిమాండ్

**డి.హీరేహాళ్, మార్చి 11 ప్రభాతవార్త:**



విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్

డి.హీరేహాళ్ మండల రెవెన్యూ అధికారులు రైతులకు, ప్రజలకు సానుకూలంగా పని చేస్తున్నారా లేదా మండల కేంద్రానికి సమీపాన ఉన్నటువంటి యాపిల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి సానుకూలంగా పని చేస్తున్నారో ఆ మండల రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.లోకేష్ ప్రశ్నించారు. యాపిల్ ఫ్యాక్టరీ వల్ల వచ్చే భారీ కాలుష్యం(పొగ) వల్ల ఈ ఫ్యాక్టరీ చుట్టూ పంటలు సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయం రెవెన్యూ అధికారులకు కనబడడం లేదా అని సిపిఎం పార్టీ ప్రశ్నిస్తోందన్నారు. రైతులు ఇలా నష్టపోవడం కొత్తేమి కాదని, అనేక సంవత్సరాలుగా ఇది జరుగుతోందని, ప్రధానంగా ఈ ఫ్యాక్టరీ చుట్టూ రైతులు సాగు చేసుకుంటున్న మొక్కజొన్న, పత్తి, జొన్న పంటల పై ఈ ఫ్యాక్టరికి సంబంధించిన కాలుష్యం ఈ పంటల ప్రభావం చూపడం వల్ల దిగుబడి రాక పంటలు పండించిన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాలేనటువంటి పరిస్థితుల్లో రైతులు ఉన్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. కానీ ఫ్యాక్టరీ యాజమాన్యం మాత్రం రైతులు నష్టపోతున్న పంటలకు సరైన పంట నష్టపరిహారాన్ని అందించకుండా నామ మాత్రపు పరిహారం అందించి చేతులు దులుపుకోవడం జరుగుతుందని, ఇది సరైన పద్ధతి కాదని ఫ్యాక్టరీ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ ఫ్యాక్టరీ నుంచి రాత్రి సమయాల్లో అధికంగా కాలుష్యం వెలువడుతోందని, ఇది కాస్త వాయు కాలుష్యంగా మారుతోందని, ఈ కాలుష్యాన్ని ఈ ఫ్యాక్టరీ చుట్టూ ఉన్న గ్రామ ప్రజలు పిల్చడం వల్ల అనేక మంది ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున ఈ ఫ్యాకటరీ వల్ల రైతులు, ప్రజలు నష్టపోతఉంటే ఆ మండల రెవెన్యూ అధికారులు, కాలుష్యాన్ని అరికట్టాల్సిన కాలుష్య నివారణ అధికారులు మాత్రం ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చే మామూళ్ల మత్తులో మునుగుతూ రైతులకు, ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ ఫ్యాక్టరీ నుండి వెలువడే కాలుష్యం వల్ల చుట్టుపక్కల పంటలు పండించే రైతులు తీవ్రంగా పంట నష్టపోతున్నారని సిపిఎం పార్టీగా అనేకమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీసం రెవెన్యూ అధికారులు ఆ ఫ్యాక్టరీ వైపు గానీ, రైతులు పండించిన పంటలను గానీ పరిశీలించిన దాఖలాలు లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. వేల రూపాయలు ఖర్చుపెట్టి పంటలు పండిస్తున్న రైతులను ఫ్యాక్టరీ యాజమాన్యం అరకొరగా నష్ట పరిహారం ఇస్తూ చేతులు దులుపుకోవడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని, ఫ్యాక్టరీ చుట్టూ పంటలు పండిస్తున్న రైతులను కలిపి తక్షణమే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ఈ సమావేశంలో ఈ ఫ్యాక్టరీ చుట్టూ పంటలు పండిస్తున్న రైతులు నష్టపోతున్న పంటలను ప్రస్తుతం ఎంత మేరకు పంట నష్టపరిహారాన్ని ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించాలో దానిపై రైతులతో చర్చించాలని, అదే విధంగా ఈ ఫ్యాక్టరీ నుండి వినబడే కాలుష్యాన్ని పిలిచి అనారోగ్యాలకు పడుతున్న చుట్టుపక్కల గ్రామీణ ప్రజలను ఆదుకోవడం కోసం ఫ్యాక్టరీ యాజమాన్యమే కనీసం రెండు నెలలకు కసారి ఆయా గ్రామాలలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటుచేసే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో యాపిల్ ఫ్యాక్టరీ పట్ల రెవెన్యూ అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్యంపై సిపిఎం ఆధ్వర్యంలో రైతులను, ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని, అదేవిధంగా యాపిల్ ఫ్యాక్టరీ పై ప్రేమను కురిపిస్తున్న రెవెన్యూ అధికారుల తీరు పట్ల అవసరమైతే కరపత్రాలను ముద్రించి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేపడతామని హెచ్చరించారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించాలి - తహశీల్దారు బ్రహ్మయ్య




సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య



సర్వసభ్య సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా రీ సర్వే జరిగిన గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించాలని తహశీల్దారు బ్రహ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతూ.. దాదాపు 100 సంవత్స రాల క్రితం జరిగిన సర్వే మరోసారి ఇప్పుడు చేస్తున్న ఆధునిక టెక్నాలజీతో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. అక్కడక్కడ సమస్యలు వస్తున్నాయని వాటిని పరిష్క రించాలంటే ప్రజలు అధికారులకు సహకరించాలని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేయనున్న గృహాలకు ప్రొవిజన్ సర్టిఫికెట్ కూడా త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఏపిఒ శ్రీదేవి మాట్లాడుతూ.. 2025-26 సంవత్సరానికి ఉపాధిహామీ పథకం కింద ప్రతి పంచాయితీకి 20 ఫారం పాండ్లు టార్గెట్ ఇచ్చినట్లు, 7 లక్షల పనిదినాలు పూర్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. ఉపాధిహామీ పథకం అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ఉంటుందని ఆయన తెలిపారు. మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగభూ షణరెడ్డి మాట్లా డుతూ.. గత మూడు సంవత్సరాల నుంచి 70 లక్షల నిధులు ఉన్నప్పటికీ పనులు చేయలేదని ఇప్పటికైనా 2025-26 సంవత్సరంలో 70 లక్షల నిధులు సిసి రోడ్లు, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ లకు వినియోగి ంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, ఎంపిడిఒ భాస్కర్, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆది నారాయణ, వైస్ ఎంపిపి నర్సయ్య, ఎస్ఐ విజయ్‌కుమార్, హార్టికల్చర్ అధికారి శైలజా, ఎంఈఓ శివ ప్రసాద్, ఏఓ అన్వేష్‌కుమార్, పశువైద్యా ధికారి బాలనాగిరెడ్డి, సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, ఐఓఆర్డి వెంకట లక్ష్మి, ఇరిగేషన్ ఈఈ సతీష్, సర్పంచులు దేగల లలితమ్మ, రమేష్, రాజు, అశ్విని, ఆదినారాయణరెడ్డి, ఎంపిటిసిలు, పంచా యితీ కార్యదర్శిలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

స్థానిక ఆర్ట్స్ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వారు ఆర్ట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించి రక్తాన్ని కలెక్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశా రు. కళాశాల ప్రిన్సిపల్ గారు డాక్టర్ పద్మశ్రీ గారు విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ గిరిధర్ గారు మాట్లాడుతూ..విద్యార్థులందరూ తరచూ రక్త దాన శిబిరంలో పాల్గొనాలని సూచించారు.

రక్తదానము ప్రాణదానంతో సమా నమని అన్నారు. రక్తదానం చేస్తే రక్తదానం చేస్తే సమాజానికి సేవ చేసిన వాళ్ళం అవుతామని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణు ప్రియ మేడం గారు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని విద్యార్థులను ఉత్తేజపరి చారు. కళాశాల అధ్యాపకులు రామాంజ నేయు లు, రాజు, మంజునాథ్ రక్తదానం చేస్తూ విద్యార్థులకి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆన్‌సెట్ మేనేజర్ సునీల్ కుమార్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ గారికి అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు, బ్లడ్ బ్యాంకు వారికి పేరుపే రునా ధన్యవాదాలు తెలియజేశారు. రక్తదా న శిబిరం ద్వారా అందిం టువం టి 83 యూనిట్‌లను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు.

## మార్చి 15 విద్యా రంగ సమస్యల పరిష్కారంకై ఎస్ఎఫ్ఐ దీక్షలు
### - పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

అనంతపురం గణేనాయక్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మార్చి 15న విజయవాడలో జరిగే దీక్షలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్య దర్శి ఓతూరు పరమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తరిమెల గిరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల విద్యారంగం పట్ల తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. దానికి ప్రధాన నిదర్శనం ప్రభుత్వము అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు పూర్తి కావస్తున్నా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత విద్యలో పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్‌షిప్‌లను ఇప్పటి దాకా విడుదల చేయలేదు. అందులో ప్రధానంగా పేద మధ్య తరగతి విద్యార్థులను చదువుకు దూరం చేయడం కోసమే రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యా ర్థులు పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భీమేష్ ఉపాధ్యక్షులు సాయి, విజయ్, నాగభూషణ్, రాకేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీకి ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలురు) గొల్లలదొడ్డి (సేవాగడ్) గుత్తి(మండలం) అనంతపురం జిల్లా పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరమునకు నూతన ప్రవేశం కొరకు 5వ తరగతికి 80 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన ఎస్‌టి బ్యాక్‌లాగ్ కింద 6వ తరగతికి, 9వ తరగతి, సీట్లు ఖాళీలు ఉన్నాయి. కావున బ్యాక్‌లాగ్ ఖాళీ సీట్లను ఎస్టి విద్యార్థులచే భర్తీ చేయబడును. కావున అడ్మిషన్ కావాల్సిన బాలురు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ అ ధికారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇతర వివరాలకు 8978239363, 9550655840 సంప్రదించాలని సూచించారు.

## పలువురు మంత్రులను కలిసిన దేగల



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దేగల

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

పలువురు రాష్ట్ర మంత్రులను తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం సచివాలయంలోని మంత్రులను వారి శాఖ కార్యా లయాలలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎక్సైజ్, మైనింగ్ శాఖ అధికారి కొల్లు రవీంద్ర, మంత్రి డోలబాల వీరాంజి నేయస్వామి, పంచా యితీ రాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వీరూ ప్రతాప్‌రెడ్డితో కలిసి దేగల కృష్ణమూర్తి 2017- 2018 సంవత్సరంలో పెండింగ్ నిధులు విడుదల చేయాలని, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందజేశారు.

## పాఠశాల సముదాయ సమావేశాలు వాయిదా వేయాలి
### - ఏపీటీఎఫ్ నేతలు



రాయల్ వెంకటేష్



సిరాజుద్దీన్

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

మార్చి 12వ తేదీ బుధవారం పాఠ శాల విద్యాశాఖ వారు పాఠశాల సము దాయ సమావే శాలను నిర్వహించాలని ఆగమే ఘాల మీద ఆదేశాలు జారీ చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఒకవైపు 10వ తరగతి విద్యార్థుల గ్రాండ్ టెస్ట్ పరీక్షల నిర్వహణ, సన్నద్ధత మరోవైపు పాఠశాల వార్షికోత్సవ ఉత్సవాలు పదవ తరగతి వీడ్కోలు సమావేశాలు ఇంటర్ మీడియట్, ఓపెన్ స్కూల్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు, రంజాన్ మాసపు ప్రార్థనలు ఇలా ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ తీరికలేకుండా గడుపుతున్న తరుణంలో విద్యాశాఖ అధికారులు ఇప్పటికిప్పుడు అర్ధాంతరంగా ఏలాంటి నిర్దేశాలు విధివిధానాలు పంపకుండానే పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం సబబు కాదని ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్‌లు ప్రభుత్వాన్ని కోరారు

## టిసి వరుణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తోట ఓబులేసు



టిసి వరుణ్‌కి పూల బొకే ఇస్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ జన్మదినం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శింగనమల మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట ఓబులేసు, యువనా యకు లు తోటా రామ్మోహన్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వివాహానికి ఆర్థిక సాయం
### - వైఎస్ఆర్‌సిపి నాయకుడు దాసరి వెంకట రమణ



ఆర్థిక సాయం అందజేస్తున్న దాసరి వెంకట రమణ

.శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన మల్లె పోగుల చిన్న ఎర్రన్న, లక్ష్మక్కల కుమారుడు నాగార్జున వివాహం సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మంగళవారం నాగలగుడ్డం గ్రామానికి చెం దిన వైకాపా నాయకులు దాసరి వెంకట రమణ రూ. 10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల వివాహానికి తనవంతు ఆర్థిక సాయం అందించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, నూతన వధువరులు నిండు నూరేళ్ల సంతోషంగా జీవించాలని ఆయన పేర్కొన్నారు.

## గుమ్మేపల్లి పంచాయితీ సమస్యలు తీర్చండి
### - గుమ్మేపల్లి పంచాయితీ సర్పంచు దేగల లలితమ్మ




ఎంపిపికి వినతిపత్రం అందిస్తున్న సర్పంచు దేగల లలితమ్మ

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపి డిఓ కార్యాలయంలో మంగళ వారం ఆయన సాధారణ సర్వస భ్య సమావేశంలో మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామ పం చాయితీ సమస్యలు పరిష్క రిం చాలని గ్రామ సర్పంచు దేగల లలితమ్మ, ఎంపిపి యోగేశ్వరికి వినతిపత్రం అందించారు.

## విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాలుకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు కృత్రిమ కాలు నమోదుకు మార్చి 29 వరకు గడువు పెంచడం జరిగిందని, కావున ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయోవృద్ధులు సంక్షేమశాఖ సహాయ సంచాలకులు బి.వినోద్ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఇతర వివరాలకు నాగముని 8639081464, షఫివుల్లా 9110353497లో సంప్రదించాలని సూచించారు.

## మహిళలకు ఉచిత ఉపాధి శిక్షణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బిసి/ఈబిసి/కమ్మ/రెడ్డి/ క్షత్రియ/వైశ్యా /బ్రాహ్మణ, కాపు(బలిజ) కులాల మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి శిక్షణ పూర్తి అయిన తర్వాత కుటుటమిషన్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం కార్యనిర్వహణా సంచా లకు లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కావు 18 నుంచి 50 సంవత్సరాల లోపు వారు మార్చి 8 నుంచి 22 వరకు సంబంధిత సచివాలయం/ యంపిడిఓ/మున్సిపల్ కార్యాలయాలలో ఆన్‌లైన్‌లో దరఖాస్త చేసుకోవాలని సూచించారు.

## గర్భవతులకు అన్నదానం



గర్బవతులకు అన్నదానం చే స్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్యు నిటీ హెల్త్ సెంటర్‌లో మంగళ వారం వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భవతులకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు సిల్వర్ చర్చ్ ఫాస్టర్ దానయ్య అన్నదానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్ ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజురీయంబర్స్‌మెంట్‌కు తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం
### - యువత పోరు పోస్టర్లను విడుదల వైసీపీ నాయకులు




యువత పోరు పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం.

పామిడి, మార్చి 11 ప్రభాతవార్త

విద్య, వైద్య రంగాలను నిర్వీర్యం చేస్తూ ఉద్యోగ నియామకాలను చేపట్టకుండా నిరుద్యోగ భృతిని అమలు చేయని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజురీయంబర్స్‌మెంట్‌కు తూట్లు పొడుస్తోందని వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్కా నారప్ప ధ్వజమెత్తారు. లక్షలాదిమంది విద్యార్థులు, యువను మోసం చేసిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ బుధవారం జిల్లా కేంద్రంలో తలపెట్టిన భారీ ర్యాలీ, జిల్లా కలెక్టర్‌కు విన్నవిస్తున్న కార్యక్రమానికి సంబందించిన పోస్టర్లను మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి విడుదల చేస్తూ యువత పోరుకు పార్టీ శ్రేణులు, విద్యార్థులు, యువత పెత్తఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పెమ్మక చెన్నకేశరెడ్డి, నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, నక్కా నారప్ప పిలుపునిచ్చారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతి ద్వార అన్నివర్గాల వారు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి పాలన ఏడాది గడువకుండానే పాలకులు దోచుకోవటం దాచుకోవటం సిద్ధాంతాన్ని విస్తరిస్తూ నిరంకుశ వైఖరిని అవలం భిస్తుండటంతో ప్రజలు జీవించే హక్కులను కోల్పోతున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని విద్యా వ్యవస్థ అస్థవ్య స్థంగా మారిందని విమర్శిం చా రు. ఇప్పటికైనా ప్రభుత్వం స్ప ందించి నిరుద్యోగ భృతిని అమ లు చేస్తూ విద్యార్థులకు ఫీజురీ యంబర్స్‌మెంట్ అందజే స్తూ మెడికల్ కళాశాల లను ప్రైవేటీ కరణ చేసే అలోచనను తక్షణం విరమించుకోవాలని లేనిపక్షంలో విద్యార్థులు యువతతో కలిసి దశలవారి ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు సాకే ఓబులేసు, అనుం పల్లి సూరి, చంద్రశేఖర్‌రెడ్డి, మీసాల రామచంద్ర, గొర్ల సుంకన్న, తలారి నరశింహ, జనార్దన్‌రెడ్డి, ధను, నారాయణస్వామి, పుల్లా సురేంద్ర, శివయా దవ్, నగేష్‌యాదవ్, రామాంజనేయులు, హరీష్, నగేష్, దేవరాజ్, శవరాథోడ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ సర్వే ఇంటీ పన్నులు వంద శాతం చేయాలి
### రుద్రంపేట సచివాలయం I తనిఖీ చేసిన. ఎంపిడిఓ దివాకర్,కక్కలపల్లి క్లష్టర్ గ్రేడ్ I కార్యదర్శి హిదయతుల్లా.



సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న ఎంపిడిఓ.

అనంతపురం రూరల్,మార్చి11ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలో ఇంటీ పన్నులు,అదే విధంగా పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని సచివాలయ ఉద్యోగులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్ తెలియజేశారు. మంగళవారం రుద్రంపేటపంచాయితీలోని సచివాలయం 1ను ఆయన కక్కలపల్లి క్లష్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తో కలసి పంచాయితీ వెబ్సైట్‌లో గ్రామ పంచాయితీలకు సంబందించిన ఇంటీ పన్నుల వివరాలు,పన్నేతరాలు,మరియు గ్రామ పంచాయితీ ప్రోఫైల్‌కి సంబందించిన అన్ని వివరాలు నమోదుపై సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంపేటలో ఇంటీ పన్నులు పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటువంటీ తప్పులు లేకుండా చూడాలన్నారు. అదే విధంగా సచివాలయ ఉద్యోగులు సకాలంలో విధులకు హజరై ఎవరి పనులు వారు నిర్వహించుకోవాలన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగుల హజరు పట్టీకను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ ఆనంద్,సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు అనుగుణగానే సిసి రోడ్డు ఏర్పాటు చేస్తాం.
### ఎంపిడిఓ,కార్యదర్శి,టిడిపి నాయకులు.



కక్కలపల్లి కాలనీలోని రస్తాను పరిశీలిస్తున్న అధికారులు.టిడిపి నాయకులు

అనంతపురం రూరల్,మార్చి11ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ సచివాలయం3 పరిధీలోని ప్రజలకు అనుగుణగానే సిసి రోడ్లును ఏర్పాటు చేస్తామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్,మండల పిఆర్ జెఈ శేషయ్య,కక్కలపల్లి క్లష్టర్ గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా,మండల మాజీ కన్వీనర్ జయకృష్ణా,స్థానిక టిడిపి నాయకులు తెలిపారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మంగళవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని సచివాలయం3 పరిధీలో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులను వారు పరిశీలించి సిసి రోడ్డు ఏర్పాటు చేసే రస్తాలో కొంత మంది ప్రజల నివాసలు ఉండడంతో ఆ నివాసల ప్రజలతో అధికారులు సిసి రోడ్డు ఏర్పాటు చేసే చోట మీ నివాసలు ఉన్నాయని మీకు ఎటువంటీ నష్టం కలిగించకుండా మీకు మర్కో చోటు స్థలం చూపించి అక్కడ మీకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయించి నివాసంను కల్పిస్తామని వారితో మాట్లాడి ప్రజలకు అనుగుణంగానే సిసి రోడ్డును ఏర్పాటు చేస్తామని అక్కడి ప్రజలకు తెలియజేశారు.

## ఆదరణ సేవా హోమ్ నకు12 వేల రూపాయలు విలువచేసి నిత్యవసర సరుకులను వితరణ



సరుకులు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, మార్చి 11 ప్రభాతవార్త

నగరానికి చెందిన షిరిడి సాయి అన్నవితరణ ట్రస్ట్, అనంతపురం శాఖ వారు గత 11 సంవత్సరాలుగా ప్రతిరోజు సర్వజన ఆస్పత్రి వద్ద అనేకమంది అన్నార్తులకు ఆకలి బాధలు తీరుస్తూ సేవలను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వృద్ధులు, నిరాశ్రయులైన మహిళలు, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉచిత వసతి భోజనం సేవలను అందిస్తూ ఆజాద్ నగర్ లో ఉన్న ఆదరణ సేవా హోమ్ నకు ..12,000/ రూపాయలు విలువచేసి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ అన్న వితరణ కార్యక్ర మం అనంతపురం శాఖ సభ్యులు చెక్క సుబ్రహ్మణ్యం మురారి సదాశివ గుప్తా , పరచూరి జగన్నాథ గుప్త లు అన్నదాన సేవ నిమిత్తం... ఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, ముంతాజ్‌లకు అందజేశారు.

## జనసేనపార్టీ శ్రేణుల మధ్య టిసి వరుణ్ జన్మదిన వేడుకలు
### - అహూడ చైర్మెన్ టిసి వరుణ్ ఉన్నత పదవులను అధిరోహించాలి



టిసి వరుణ్ జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం.

పామిడి, మార్చి 11 ప్రభాతవార్త

జనసేనపార్టీ జిల్లా అద్యక్షులు అహూడ చైర్మెన్ టిసి వరుణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఆపార్టీ శ్రేణులు, పవన్‌కళ్యాన్ అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు టిసి వరుణ్ జన్మదిన కేక్‌ను కట్ చేసిన జనసేనపార్టీ శ్రేణులు సంబరాలను జరుపుకున్న అనంతరం రోగులకు పండ్లు బ్రెడ్లను అందజేశారు. జనసేనపార్టీ జిల్లా అద్యక్షులుగా అహూడ చైర్మెన్ టిసి వరుణ్ జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలియజేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేనపార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ లక్ష్యానికి అనుగుణంగా టిసి వరుణ్ అహూడ చైర్మెన్‌గా ప్రజాభ్యున్నతికి పాటుపడుతూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలియజేశారు. ప్రజలు కార్యకర్తలు ఎలాంటి సమస్యలను తీసుకెళ్ళినా తక్షణం స్పందిస్తూ వాటిని పరిష్కరిస్తున్న టిసి వరుణ్‌కు రాజకీయంగా మరింత ఉన్నతంగా ఎదగాలను ఆకాంక్షిస్తూ ఆయనకు దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు మేకల సుబ్బన్న, అడ్వకేట్ సతీష్, నక్కల రామాంజనేయులు, వడ్డే రాము, లాలుస్వామి, వేణుగోపాల్, శరత్‌బాబు, ఖాజావలి, షేక్షావలి, సంపత్, నవీన్, మధు, శివరాం, సందీప్, రాజు, శీనప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ నగర పంచాయతీ

ఆర్.ఓ.సీ. నెం.1238/2025/ఏ1 తేది: -03-2025

### బహిరంగ వేలము ప్రకటన

పెనుకొండ నగర పంచాయితీ కార్యాలయమునకు సంబంధించిన దినసరి కూరగాయల మార్కెట్టు. వారపు సంత మార్కెట్టు మరియు చికెన్, మటన్, చేపల మార్కెట్, సుంకములు వసూలు చేసుకొను హక్కులను కల్పించు విషయమై పెనుకొండ నగర పంచాయత్ ఆవరణము నందు కమీషనరు వారిచే తేది: 20032025 ఉదయం 11.00 గంటలకు మార్కెట్ లీజు బహిరంగ వేలము వేయబడును. అందుపై వేలములో పాల్గొన దలచిన వారు ధరావత్తు చెల్లించి సాల్వెన్సీ సర్టిఫికెట్ సహా ఈ కార్యాలయము నందు సమర్పించవలెను. పెనుకొండ నగర పంచాయితీ లీజు గెజిట్ నోటిపికేషను లోని పరతులను అంగీకరించి వేలంలో మాత్రమే పాల్గొనవలెను.

| వ నెం | గుత్త వివరములు | వేలము పాటలో ముందుగా పాల్గొనదలచిన వారు చెల్లించవలసిన ధరావత్తు (రూపాయలలో) | కమిషనర్ / మండల తహసిల్దార్ గారిచే జారీ చేయబడిన సాల్వేన్స్ దృవీకరణ పత్రము లేక అదనపు డిపాజిట్ రుసుము | గుత్త యొక్క పూర్తి కాలము |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1. | దినసరి కూరగాయల మార్కెట్టు,వారపు సంత మార్కెట్టు, గొర్రెల, మేకలు పశువులు వధశాల మరియు చికెన్, మటన్, చేపల మార్కెట్ | 15,00,000/- | రూ॥ 10,00,000/-లకు సాల్వేన్స్ దృవీకరణ పత్రము (లేక) రూ.10,00,000/- అదనపు డిపాజిట్ రుసుము చెల్లించివలెను | తేది 01-04-2025 నుండి 31-03-2026 వరకు |

**షరతులు:** 1. బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు ముందుగా సాల్వేన్సి సర్టిఫికేట్ మరియు డిపాజిట్టు మొత్తమును వేలం పాటకు ఒక రోజు ముందుగా అనగా తేదీ: 19-03-2025న పెనుకొండ నగర పంచాయితీ కార్యాలయము నందు ధరావత్తు చెల్లించి సదరు రశీదు పొందిన వారికి మాత్రమే బహిరంగ వేలము పాటలో పాల్గొనుటకు అర్హులు.

2. బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు మీ ఇంటికి సంబంధించిన ఇంటి పన్నులు, నీటి చార్జీ పన్నులు ఖాళీ స్థలము పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ రుసుములు మున్సిపల్ షాపు రూములకు సంబంధించిన ఎటువంటి బకాయిలు ఉండరాదు.

3. బహిరంగ వేలము పాటను దక్కించుకొన్న హెచ్చు పాటదారుడు వేలము ముగిసిన 07 రోజులలోపు డిపాజిట్ పోను మిగిలిన మొత్తము చెల్లించవలెను. అట్లు చెల్లించని యెడల డిపాజిట్టు మొత్తము పురపాలక సంఘ నిదులకు జమచేసుకొని తిరిగి వేలం పాట నిర్వహించబడును.

4. మార్కెట్ ఏరియాలో శుభ్రపరచుటకు నియమించిన స్వీపర్సు నెలసరి జీత భత్యములు గుత్తదారులే భరించవలెను. మరియు నెలసరి కిస్తుతో సహా స్వీపర్సు జీత భత్యములు కలిపి గెజిట్ లోని లీజు పరతుల అనుసరించి చెల్లించవలెను. అట్లు చెల్లించిన ఎడల మీ పై చట్టరీత్యా చట్ట పర్యమైన చర్యలు తీసుకొనబడును.

5. బహిరంగ వేలము వేయుటకు / రద్దు పరచుటకు మున్సిపల్ కమీషనరు వారికి పూర్తి అధికారం కలదు.

సం॥/- కమీషనరు, పెనుకొండ నగర పంచాయితీ

04ATP11_04ATP11.qxd 11-03-2025 PM 11:25 Page 1



# క్రీడా నైపుణ్య అభివృద్ధి ప్రభుత్వం ధ్యేయం

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి - ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మంత్రులు ప్రోత్సాహం

## ఏప్రిల్ నుంచి ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభం

కొత్తచెరువు మార్చి 11 ప్రభాతవార్త.



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇండోర్ స్టేడియం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా నైపుణ్య అభివృద్ధికి కృషి చేస్తున్నారని పుట్టపర్తి శాసనస భ్యులు పల్లె సింధూర రెడ్డి పేర్కొ న్నారుశ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరు వు మండల కేంద్రంలో శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో అప్పటి మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి 2018 సంవ త్స రంలో రెండు కోట్ల రూపాయల నిధులతో ఇండోర్ స్టేడియం నిర్మించడానికి శంకుస్థాపన చేశారు ఇండోర్ స్టేడియం నిర్మించడానికి కాంట్రా క్టర్లు ముందుకొచ్చి కొంతమేర పనులు ప్రారం భించారు.

అనంతరం వైఎస్ఆర్ ప్రభు త్వం అధికారంలోకి రావడం తో వీటి పనులు పూర్తిగా నిలిచిపో యాయి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి న అనంతరం పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సిం ధూర రెడ్డి పట్టుదలతో ప్రత్యేక కృషి వల్ల క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు ఇటీవల మానవ వనరుల ఐటి , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటన లో భాగంగా మంత్రి లోకేష్ దృష్టికి ఇండోర్ స్టేడియం కి నిధులు కేటాయింపు తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు మంత్రి ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి తెలియజేశారు ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులు ఏప్రిల్ నుంచి ప్రారంభిస్తున్నట్లు సమాచారం ఈ ఇండోర్ స్టేడియం పూర్తి అయితే ఎంతో మంది గ్రామీణ ప్రాంత క్రీడాకారుల అభివృద్ధికి తోడ్ప డుతుందని రిటైర్డ్ హెడ్మాస్టర్ వెంగన్న తెలిపారు ఈ స్టేడియంలో వాలీబాల్, షటిల్ కోర్ట్, జిమ్, క్యారమ్స్, చెస్ క్రీడాకారులకు ఎంతో మేలు జరుగు తుందన్నారు ,అంతేకాకుండా గ్రౌండ్ చుట్టూ వాకింగ్ ట్రాక్ వేయబడు తుందన్నారు ఇండోర్ స్టేడియంకు ఒక కోచ్ ను నియ మించబడును ఎమ్మెల్యే యువత క్రీ డా నైపుణ్య అభివృద్ధికి చేస్తున్న కృషి ని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు ఉపాధ్యాయులు యువత వ్యాయామ ఉపా ధ్యాయులు విద్యార్థులు తెదేపా నాయకులు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాద ములు.తెలియజేశారు

# రాజకీయ పార్టీలకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక సూచన చేసింది

## - పెండింగ్ సమస్యలను ఏప్రిల్ 30 తేదీలాగా తెలియజేయాలని కోరింది.

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వెల్లడి

అనంతపురం, మార్చి 11, (ప్రభాతవార్త బ్యూరో)

చట్టపరమైన చట్రంలో ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర చర్య కోసం భారత ఎన్నికల సంఘం ప్రత్యేకంగా వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు , సీనియర్ నాయకులను ఆహ్వానిస్తోందని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక పాఠంలో తెలియజేశారు. ఈఆర్వో, జిల్లా ఎన్నికల అధికారి, చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ స్థాయిలో ఏవైనా పరిష్కరించని సమస్యల కోసం ఈ ఏడాది ఏప్రిల్ 30 తేది నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుంచి భారత ఎన్నికల సంఘం సూచనలను ఆహ్వానిస్తోందని ఆయన తెలిపారు. మంగళవారం( ఈనెల 11 వ తేదిన) రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో, కమిషన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పర అనుకూలమైన సమయంలో వివిధ పార్టీ ల అధ్యక్షులు , పార్టీ సీనియర్ సభ్యులతో పరస్పర చర్చను కూడా ఆహ్వానించిదన్నారు. అంతకుముందు, గత వారం భారత ఎన్నికల సంఘం కాన్ఫరెన్స్ సందర్భంగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రత్యేకంగా చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్, డిస్టిక్ ఎలక్షన్ ఆఫీసర్, ఈఆర్వోలను ఆదేశించారు అని ఆయన చెప్పారు.అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా పరస్పర చర్చలు జరపాలని, అటువంటి సమావేశాల్లో అందిన ఏవైనా సూచనలను చట్టబద్ధం గా ఇప్పటికే అమలులో ఉన్న చట్టపరమైన చట్రంలో పరిష్కరించాలని, ఈ ఏడాది మార్చి 31 తేది లోపు కమిషను చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలని కూడా కమిషన్ రాజకీయ పార్టీలను కోరింది అన్నారు. రాజ్యాంగం మరియు ఎన్నికల ప్రక్రియల యొక్క అన్ని అంశాలను కవర్ చేసే చట్టబద్ధమైన ఫ్రేమ్ వర్క్ ప్రకారం కమిషన్ గుర్తించిన 28 వాటాదారులలో రాజకీయ పార్టీలు కీలకమైన వాటాదారులలో ఒకటి, కమిషన్ రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 1951; ఓటర్ల నమోదు నియమాలు, 1960; ఎన్నికల నియమాల ప్రవర్తన, 1961; గౌరవనీయమైన సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్లు మరియు హ్యాండ్బుక్లు స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన మరియు పారదర్శక చట్టపరమైన ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేశాయి అని ఆయన చెప్పారు..

# మున్సిపల్ ఏఇ పై కేసు నమోదు

## -ప్రేమ వ్యవహారమే కారణమని సమాచారం - హిందూపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన యువతి - అజ్ఞాతంలోకి ఏఇ హరికృష్ణ

గుంతకల్లు, మార్చి 11 ప్రభాతవార్త

స్థానిక మున్సిపాలిటీలో ఏఇగా పనిచేస్తున్న హరికృష్ణ, అతని సోదరునిపై సత్యసాయి జిల్లా హిందూపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఓ యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ప్రేమ వ్యవహారమే ఇందుకు కారణమని సమాచారం. గతంలో హరిక్రిష్ణ హిందూపురం మున్సిపాలిటీలో పని చేసే సమయంలో అదే మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగితో పరిచయం ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానని తనను లోబరుచుకుని మోసం చేశాడని యువతి ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. కులాలు వేరు కావడం, ఇతర కారణాల సాకుతో పెళ్లికి నిరాకరిస్తూ కాలయాపన చేస్తూ వస్తున్నాడని భాదిత మహిళ వాపోయినట్లు తెలిపారు. గత ఐదు రోజుల క్రితం హిందూపురం పోలీసులు గుంతకల్లుకు వచ్చి కమీషనర్ నయీమ్అహమ్మద్‌తో ఏఇ గురించి ఆరాతీసిన విషయం అలస్యంగా వెలుగుచూసింది. ఇదిలా వుండగా ఫిర్యాదు విషయం తెలుసుకున్న సదరు ఏఇ సెలవు పేరుతో ప్రస్తుతం అజ్ఞాతంలో వున్నారు. ఈ విషయంపై ఆయనను "ప్రభాతవార్త" వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# నాణ్యమైన విద్య మనందరి లక్ష్యం కావాలి

## - జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్ మార్చి 11 ప్రభాతవార్త

నాణ్యమైన విద్య మంచి సౌకర్యా లు కల్పించే విధంగా విద్యాశాఖ, విద్యా అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం విద్యాశాఖ, సమగ్ర శిక్ష, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వెల్ఫేర్, జిల్లా ఉపాధి కల్పన, స్కిల్ డెవలప్ మెంట్ అధికారులు, ఐటిఐ, పాలిటెక్నిక్ ప్రిన్సిపాళ్లు, తదితరులతో రెడ్ క్రాస్ మెంబర్ షిప్, టీచర్స్ అటెండెన్స్, యుడైస్, స్టూడెంట్ కిట్, మిడ్ డే మీల్స్, స్కిల్ డెవలప్‌మెంట్, హాస్టల్స్, ఇంటర్మీడియట్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, బిసి స్టడీ సర్కిల్, కో-పాఠ్యప్రణాళిక కార్యకలాపాలు, జీవో 117, డ్రాప్ బాక్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..

జిఒ నెంబర్ 117తో గతంలో 3,4,5 తరగతులను హైస్కూల్ కలపడం జరిగింది వారిని ప్రైమరీ స్కూల్‌కు పంపించే సమయంలో గతంలో చదివిన స్కూలే కావాలా లేక మోడల్ ప్రైమరీ స్కూల్ కావాలో మూడు కిలోమీటర్ల పరిధిలో వున్న ప్రైమరీ స్కూళ్లను కలిపి మోడల్ ప్రైమరీ స్కూల్ ను ఏర్పాటు చేసే విధంగా పిల్లల తల్లితండ్రులను సంప్రదించి వారికి వివరించి తరువాత వారి అభిప్రాయాలను తెలుసుకుని ఎంఇఒలు గ్రామపంచాయతీ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇబ్బందులు వున్న ప్రాంతాల్లో బేసిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, మూడు కిలోమీటర్ల లోపల హైస్కూళ్లు లేని చోట ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, రవాణా సౌకర్యం లేని ప్రాంతాల్లో వారికి రవాణా సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరం వున్న చోట హై స్కూళ్లను ఏర్పాటు చేయుటకు ప్రజాప్రతినిధులు, స్కూల్ కమిటీ ప్రజల వద్ద నుండి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. అలాగే జిల్లాలోని ఎంఇఒలు వారి పరిధిలోని స్కూళ్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు ఎవరు అడిగినా వారికి అర్థమయ్యే విధంగా గోప్యత లేకుండా వివరాలను సమాచారాన్ని తెలపాలన్నారు. జిల్లాలోని పాఠశాలలకు రవాణా సౌకర్యం ఏర్పాటుకు, అలాగే బస్సుల సమయం మార్పు కొరకు తదితర రవాణా విషయానికి సంబంధించి స్పష్టమైన నివేదికలు తయారు చేసి పంపాలని వాటిని అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే విద్యాశాఖ, సర్వ శిక్ష అభియాన్, సాంఘిక సంక్షేమశాఖ, వికలాంగుల సంక్షేమం, మైనార్టీ సంక్షేమశాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమం, తదితర శాఖల్లో కేటాయించిన బడ్జెట్ పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా చూడాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఒ ప్రసాద్‌బాబు, సర్వ శిక్ష అభియాన్ ఏపిసి శైలజ, డిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, కెజిబివి, ఐటిఐ, పాలిటెక్నిక్ ప్రిన్సిపాళ్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్స్‌లో నిద్ర చేసిన ఏబీసీడబ్ల్యూవోలు, వార్డెన్లు ఎస్సీ హాస్టల్స్‌ను తనిఖీ చేసిన డీడీ, ఏఎస్‌డబ్ల్యూవోలు



అనంతపురం ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసి విద్యార్థినులతో మాట్లాడుతున్న డీడీ రాధిక



రాయదుర్గం బీసీ హాస్టల్లో నిద్రపోతున్న ఏబీసీడబ్ల్యూవో గంగాద్రి, వార్డెన్ సత్యనారాయణ

వార్త ప్రభావం



తాడిపత్రి బీసీ హాస్టల్లో నిద్రపోతున్న ఏబీసీడబ్ల్యూవో రంగమ్మ ,వార్డెన్



బికెఎస్ బీసీ హాస్టల్లో నిద్రపోతున్న ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి, వార్డెన్ శహంతాజ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

పరీక్షల సమయంలో కూడా పలువురు ఏబీసీడబ్ల్యూవోలు, ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్లు స్థానికంగా నివాసం లేకుండా సొంత ఊర్లోని ఇళ్లకు రాకపోకలు కొనసాగిస్తూ...హాస్టల్స్ పర్యవేక్షణను గాలికి వదిలేసిన విషయాన్ని ఆదివారం వార్త రిపోర్టర్ ఎస్సీ, బీసీ వెల్ఫేర్స్ డైరెక్టర్ల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పరీక్షల సమయంలో...హాస్టల్స్ పర్యవేక్షణ గాలికి...! అనే శీర్షికతో సోమవారం వార్త జాతీయ దినపత్రికలో కథనం కూడా ప్రచురితం అయ్యింది. ఈ కథనానికి బీసీ వెల్ఫేర్ డైరె క్టర్ మల్లికార్జున స్పందించారు. మీ పరిధిలోని ఏబీసీడ బ్ల్యూ వోలు, వార్డెన్లు స్థానికంగా నివాసం ఉండకపోతే ఖచ్చి తంగా నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షలు ముగిసే వరకు ఏబీసీడబ్ల్యూవోలు, వార్డెన్లు హాస్టల్స్‌లో బస చేసి విద్యార్థులకు భరోసా కల్పించేలా కూడా చర్యలు తీసుకోవాలని, ఏబీసీడబ్ల్యూవోలు డివిజన్ కేంద్రంలోనే ఎఫ్ ఆర్ఎస్ వేసేలా చర్యలు తీసుకోవాలి, వార్డెన్ల ఎస్ఆర్ఎస్‌ను కూడా పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వెల్ఫేర్ డీడీలు, డీబీసీడ బ్ల్యూవోలను డైరెక్టర్ ఆదేశించారు. డైరెక్టర్ ఆదేశాలను ఏబీసీడబ్ల్యూవోలు, వార్డెన్లను ఖచ్చితంగా పాటించాలని డీడీ, డీబీసీడ బ్ల్యూవోలను ఆదేశించారు. డైరెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం అనంతపు రం ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి అనంతపురం బీసీ గర్ల్స్ నెం:2 హాస్టల్లో, తాడిపత్రి ఏబీసీడబ్ల్యూవో రంగమ్మ తాడిపత్రి బీసీ గర్ల్స్ హాస్టల్లో, కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవో గంగాద్రి రాయదుర్గం బీసీ బాయ్స్ హాస్టల్స్‌లో వార్డెన్లతో కలిసి రాత్రి నిద్ర చేశారు. అలాగే మిగిలిన నలుగురు ఏబీసీడబ్ల్యూ వోలు కూడా వారి డివిజన్ పరిధిలోని హాసల్స్‌లో వార్డెన్లతో కలిసి రాత్రి నిద్ర చేశారు. అయితే ప్రభుత్వ నిబంధనలను దర్జాగా బేఖాతర్ చేస్తూ... .ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను పక్కదారి పట్టించే విధంగా ఒక చిన్న రూంను అద్దెకు తీసుకొని అందులోనే ఉండకుండా ....సొంత ఊర్లోని ఇళ్లకు రాకపోకలు కొనసాగిస్తున్న కొందరు ఏబీసీడబ్ల్యూవోలు, బీసీ హాస్టల్స్ వార్డెన్లపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే. అంతే కాకుండా అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ (ఎఫ్ఏసీ) రాధిక స్పందించి మాట్లాడుతూ...తాను గత నెల 22న గుత్తిలో రెండు హాస్టల్స్, 23న అనంతపురంలో గిల్డాఫ్ సర్వీసు స్కూల్ పక్కన ఉన్న రెండు ఎస్సీ హాస్టల్స్‌ను,, 28న పదో తరగతి పరీక్షలపై వార్డెన్లతో జూమ్ కాన్ఫరెన్స్, ఈనెల 1న అనంతపురంలో బాయ్స్ నెం:1,4 హాస్టల్స్‌ను తనిఖీ చేశానని వార్తకు తెలిపారు. అలాగే వార్డెన్లు స్థానికంగా నివాసం ఉండాలని, సమయ పాలన పాటించాలని, పరీక్షల సమయంలో విద్యార్థులకు అన్ని విధాలుగా భరోసా కల్పించాలని, తమ అనుమతి లేకుండా పనిచేసే చోట నుండి ఎక్కడికి వెళ్లకూడదని వార్డెన్లను ఆదేశించారు. ఏఎస్‌డబ్ల్యూవోలు కూడా తప్పనిసరిగా హాస్టల్స్‌ను తనిఖీలు చేయాలని, టూర్ డైరీలు అందజేయాలని, హాస్టల్స్ తనిఖీల ఫోటోలు జిల్లా గ్రూప్‌లో షేర్ చేయాలని, బడ్జెట్ ఉంటే కాస్మోటిక్స్, డైట్ బిల్లులను పంపించాలని ఏఎస్‌డబ్ల్యూవోలను ఆదేశించారు. డీడీ ఆదేశాల మేరకు కళ్యాణదుర ం ఏఎస్‌డబ్ల్యూవో (ఎఫ్ఏసీ) కళ్యాణదుర్గంలోని హాస్టల్స్‌ను తనిఖీ చేశారు. అలాగే ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో కూడా తన డివిజన్‌లోని హాస్టల్స్‌ను తనిఖీ చేశారు. అయితే తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూవో శ్రీనివాసులు మాత్రం స్థానికంగా నివాసం లేకుండా...తాను స్థానికంగా నివాసం ఉన్నానని ఉన్నతాధికారులను పక్కదారి పట్టించి...ప్రతి రోజు రైలులో సొంతూరు ఎమ్మిగనూరు (పక్కజిల్లా)కు రాకపోకలు కొనసాగిస్తున్న దృశ్యాలు స్థానిక రైల్వేస్టేషన్‌లోని సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. అయితే ఆయనతో పాటు స్థానికంగా నివాసం లేని ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్లపై ఆ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## -వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 11 ప్రభాతవార్త



అనంతను సన్మానిస్తున్న మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణవేణి

రాష్ట్రంలో కూటమి ప్రభు త్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి సూచించారు. వైసిపి రాష్ట్ర అనుబంధ సంఘాలలో నూతనంగా నియమితులైన వారు వేర్వేరుగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి సన్మానించారు. వైసిపి మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణవేణి మహిళా విభాగం రాష్ట్ర కార్యద ర్శిలు భూమిరెడ్డి జాహ్నవి, కెఎల్.దేవి, ఇంటలెక్చువల్ విభాగం రాష్ట్ర అధికా ర ప్రతినిధి డాక్టర్ శంకరయ్య, కార్యదర్శి కట్టుబడి తానూష, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృ ష్ణరెడ్డిలు వేర్వేరుగా జిల్లా అధ్య క్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సన్మానించారు. రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు త ఎలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం పని చేయాల న్నారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

# ఏపి ఫార్మా రిజిస్ట్రేషన్ పై సీపీఐ రైతు సంఘం ధర్నా

నార్పల మార్చి 11 ప్రభాతవార్త:




ధర్నా నిర్వహిస్తున్న రైతులు

నార్పల మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏపి ఫార్మా రిజిస్ట్రేషన్ (తిశినీళి) పథకాన్ని రైతు పాసు పుస్తకాల ఖాతాకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.రైతు సంఘం నేతల డిమాండ్లు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు డి.చిన్నప్ప యాదవ్,నియోజకవర్గ అధ్యక్షుడు మధు యాదవ్,మండల కార్యదర్శి గంగాధర్,రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ అరుణ కుమారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి. చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు పొలాల సర్వే నంబర్లకు ఫార్మా రిజిస్ట్రేషన్ విధానం నెల రోజులు పూర్తి అయినా,దీనికి అమలులో స్పష్టత లేదని అన్నారు. "కేవలం కొన్ని సర్వే నంబర్లకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తే,మిగిలిన భూములు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.గతంలో రీసర్వే వల్ల జరిగిన తప్పిదాలు మళ్ళీ జరుగకుండా చూడాలి." అందుకే,రైతుల భూముల రక్షణ కోసం పాసు పుస్తకాల్లో ఉన్న అన్ని సర్వే నంబర్లకు విశిష్ట నంబర్లు కేటాయించాలి అని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమ పథకాలకు ఆటంకం రాకూడదు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వల్ల పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పథకం,పంట నష్ట పరిహారం,పంట బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, సబ్సిడీయంత్రాలు,సూక్ష్మపోషకాలు తదితర పథకాలకు రైతులు అర్హత కోల్పోయే పరిస్థితి తలెత్తకూడదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వానికి రైతు సంఘం హెచ్చరిక వ్యవసాయ శాఖ అధికారులు ఒకే ఒక్క సర్వే నంబరుకు మాత్రమే విశిష్ట నంబర్ కేటాయించాలి అని చెబుతున్నారని,ఇది రైతులకు తీవ్ర అన్యాయం అవుతుందని సంఘం నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి,శాశ్వత పరిష్కారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుధాకర్, పెదపెద్దయ్య,పెద్దక్క, నారాయణప్ప,నారాయణమ్మ,కుళ్ళయమ్మ,సంజీవ రాయుడు,అరుణమ్మ, ఇంద్ర,రమాదేవి,భవాని, లక్ష్మీ నారాయణ,కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు. రైతుల భూములను సంరక్షించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోక పోతే ఆందోళనను ఉధృతం చేస్తామని సీపీఐ రైతు సంఘం హెచ్చరించింది.

# ఫ్రీ హోల్డ్ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

అనంతపురం కలెక్టరేట్, మార్చి 11 ప్రభాతవార్త



వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి మంగళవారం రెవెన్యూ సదస్సుల పిజిఆర్ఎస్, రీసర్వే, ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఏ, స్పెషల్ సిఎస్ జ యలక్ష్మి సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ , స్పెషల్ సిఎస్ జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫ్రీ హోల్డ్ వెరిఫికేషన్ పూర్తిచేయాలన్నారు. రెండో విడత రీసర్వేకు సంబంధించి మండలానికి రెండు గ్రామాలను ఎంపిక చేసి రీ సర్వే పనులు ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ,మలోల, స ర్వే ఏడి రూప్ల నా య క్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రి యాజుద్దీన్, పిజి ఆర్ ఎస్ తహాశీల్దార్ వా ణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసులు మృతి పట్ల మేయర్ వసీం సంతాపం

అనంతపురం మార్చి 11 ప్రభాతవార్త

నగర పాలక సంస్థ లో బిల్ కలెక్టర్ గా పనిచేస్తున్న శ్రీనివాసులు ఆకస్మికంగా మృతి చెందడం పట్ల మేయర్ .మహమ్మద్ వసీం సంతాపం వ్యక్తం చేశారు. మృతి విషయం తెలుసుకున్న మేయర్ మంగళవారం మృతుని ఇంటి వద్దకు చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబీకులను పరామర్శించారు. అధైర్యపడొద్దని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.



మృతుడు శ్రీనివాసులకు నివాళుల ర్పిస్తున్న మేయర్,



బిల్ కలెక్టర్ శ్రీనివాసులు ఫైల్ ఫోటో